
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.11
www.ijmer.in

# సాక్షి వ్యాసాలు – అధిక్షేపణ హాస్యం

**డా. ఎం. రామలక్ష్మి,** తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్.
బి.జె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వ.ప్ర), నారాయణగూడ, హైదరాబాద్, తెలంగాణ.
చరవాణి : 98480 47832

## పరిచయం

తెలుగు సాహిత్యం పాశ్చాత్య సాహితీ ప్రభావాల కారణంగా వినూత్నమార్గాల్లో పయనించి నవల, నాటిక, జీవిత చరిత్ర, ఆత్మకథ, గల్పిక, ఖండకావ్యం, వ్యాసం వంటి ఎన్నో కొత్త ప్రక్రియలను వికసింపచేసుకుంది.

ఈ కొత్త ప్రక్రియల్లో 'వ్యాసం' తెలుగువారి చేతిలో అందాలు దిద్దుకుని విభిన్న రీతుల్లో విస్తరిల్లి ఒక ఉత్తమ సాహిత్య రూపంగా ఎదిగింది. పాశ్చాత్య భాషల్లో వ్యాసాలతో సరితూగే సాహిత్య విలువలున్న వ్యాసాలు, ప్రసిద్ధ వ్యాసకర్తలైన ఎడిసన్, స్టీల్, ఎ.జి. గార్డినర్, బూకాసీ, చెస్టర్ టన్, రాబర్ట్ లిండ్ లతో సమస్కందులుగా నిలవగల వ్యాసకర్తలు తెలుగులో కూడా ఉండి వాఙ్మయప్రపంచంలో వ్యాసాన్ని ఇతర సాహితీ ప్రక్రియల కంటే ప్రచలితం చేశారు.

వ్యాసాన్ని ఒక ప్రత్యేకమైన నిర్వచనానికి కట్టుబడేలా చేయడం చాలాకష్టం. ప్రపంచంలో ఉన్న అనంతమైన విషయాల్లో దేనిని వ్యాసానికి వస్తువుగా స్వీకరించినా ఆ వస్తువు యొక్క ఒక కోణాన్ని తార్కికమైన దృష్టితో తన వచన రచన ద్వారా రసజ్ఞులకు అందించి వారిని దాని గురించి ఆలోచింపచేయడమే వ్యాసకర్త ధ్యేయం. వ్యాసకర్త ప్రతిభావిశేషాన్ని బట్టి, రచనా చమత్కృతి ననుసరించి, శైలిని బట్టి ఆ వ్యాసం రసగుళికగా మారుతుంది.

ప్రప్రథమంగా తెలుగులో కందుకూరి వీరేశలింగం పంతులుగారు వ్యాసాన్ని తనసంస్కరణ వాదానికి ఒక ఆయుధంగా ఉపయోగించారు. చిన్న చిన్న ఉదాహరణలతో వివేకవర్ధిని పత్రిక కోసం వారు చేసిన ఉపన్యాస విశేషమే వ్యాసరూపమై సమాజ సంబంధమైన సంగతుల గురించి చదువరులలో ఆలోచనలు రేకెత్తించాయి. గిడుగు రామమూర్తి పంతులుగారు కూడా తన వ్యవహారిక వాదాన్ని సమర్థించుకోవడం కోసం వ్యాసాన్ని ఒక ప్రచార సాధనంగానే వాడుకున్నారు.

అయితే తెలుగులో అన్ని సాహితీప్రక్రియల్లాగే వ్యాసం కూడా రసవద్రచనగా సాగి పాఠకుని రంజింపజేస్తూ శయ్యా సౌభాగ్యంతో, నిర్మాణ కౌశలంతో ఎదిగినది శ్రీపానుగంటి లక్ష్మీ నరసింహారావుగారి చేతిలోనే. సాక్షి ఉపన్యాసాలనే పేరుతో ఆరుసంపుటాలుగా ఆయన రచించిన వ్యాసాలు అక్షర మణి దీపాలు, గంగా ప్రవాహం వంటి శైలి, ఉత్తుంగ తరంగాల వంటి ఉపమాన పరంపర మధ్యమధ్యన మాటల ఈటెలు, మర్మభేదన మొనర్చే ఎకసెక్కములు, అత్యల్ప వస్తువును అతి దీర్ఘ సమాసాలతో వెల్లించి విలక్షణత్వంతో హాస్యాన్ని ఉద్భవింపచేసిన పానుగంటి వారి ప్రతివ్యాసం ఒక మేఘంలా ఉరిమి ఒక మహాప్రభంజనంలా చదువరులను ఉర్రూతలూగింపచేస్తుంది. రేఖామాత్రాలైన శాబ్దిక వర్ణనలతో సంపూర్ణ రూప చిత్రాన్ని మనోవీధులలో మెరిసేటట్లు చేయడం ద్వారా పానుగంటివారు తెలుగు వచనాన్ని సరికొత్త పోకడలతో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.11
www.ijmer.in

సుసంపన్నం చేశారు. అధిక్షేప హాస్యం ద్వారా సాక్షి ముఖతా ఆయన తడమని జీవితం లేదు. విమర్శించని సమాజంలేదు. గర్హించని అనాచారంగాని, పరామర్శించని మనఃప్రవృత్తిగాని లేదు.

ఆంగ్ల సారస్వతంలో సుప్రసిద్ధమైన 'స్పెక్టేటర్' వ్యాసావళితో ప్రేరణ పొంది పానుగంటివారు సాక్షి సంఘ నిర్మాణం చేసి 143 సాక్షులు ప్రకటించారు. మొదట్లో స్పెక్టేటరును అనుసరించిన తరువాత తనదైన శైలితో విజృంభించారు. ప్రక్రియ, భాష భావాల్లో వినూత్నంగా సాక్షివ్యాసాలు సృష్టించబడ్డాయి. ఇవి దేనికవి విడిగాకాక ఒక క్రమమైన కథాసంబంధంతో సాగినవి. అధిక్షేపణంతో కూడిన హాస్యాన్ని పండిస్తూ, తార్కికమైన ప్రతిభతో పానుగంటివారి లేఖిని నుంచి వెలువడిన వాక్యం ప్రాణం పోసుకొని ఎవరో ఎదుట నిలబడి చెప్తున్నట్లుంటుంది. చదువుతున్నపుడు చెవులలో మనస్సులోతులలో గింగురుమనే ఆయన రచనలోని ప్రాణశక్తి రూపందాల్చి మనోనేత్రాల ముందు పంచవన్నెలతో కూడిన చిత్రంవలె భాసిస్తుంది. అట్టి ప్రాణశక్తితో గూడిన హాస్యమే పంతులుగారి రచనలలో ఒక చోట మృదువుగా, మరో చోటు కటువుగా కనిపిస్తుంది. వైయక్తికంగా ఉన్న ప్రాచీన అధిక్షేపాన్ని సర్వమానవ సామాన్యం చేశారు. ఒక అంశంలో నుండి మరొక అంశంలోకి వెళుతూ పదిసామ్యాలను చెప్పి ఒప్పించగలరు.

సాక్షివ్యాసాలు రాజకీయ దండనంలేని అనేకానేక నేరాలను అడ్డగించడానికి సంఘశిక్ష అవసరమని నేరాల స్వభావాలను విశదపరచి వాటివల్ల సంఘానికి కలిగే హానిని వివరించి, వాటి యందు జనులకు అసహ్యం కలిగేటట్లు చేయడానికి ఈసాక్షిసంఘం ఆవిర్భవించింది.

సాక్షి వ్యాసాలలో శబ్దాశ్రయ అర్థాశ్రయ హాస్యం, సన్నివేశగతమైన పాత్రగతమైన హాస్యం ఉన్నాయి. సంఘసభ్యుల పరిచయంతోనే వారిని వర్ణించడంతో హాస్యం మొదలవుతుంది. ఈ సంఘంలో జంఘాలశాస్త్రి ప్రధాన వక్త. అనేకాంశాలను గూర్చి ఆవేశపూరితంగా, మనోహరంగా, వరస, ఆసక్తి జనకంగా ఈతడుపన్యసించగలడు.

జంఘాలశాస్త్రిది ఆరడుగుల ఎత్తు విశాలమైన నుదురు, దీర్ఘనేత్రాల, లొడితెడుముక్కు అని వర్ణించి, మరోచోటు అతనిని జంఘాల శాస్త్రిది ఎదురువచ్చే కొద్దీ కరుకెక్కే తత్త్వమని, అవతలి వాడిపై విసుర్లు ఆరంభిస్తే తన స్వరానికి తనేముచ్చట్లు మాటాడుతున్నట్లు – తనమాటలు వింటున్న వాళ్ళు కొందరైనా మురిసి పోతున్నట్లు కనబడితే మరీ పేట్రేగి పోతున్నట్లు శివమెత్తి పోతాడు. జంఘాల శాస్త్రి పాత్ర పోషణలో వర్ణనలో పానుగంటివారి ప్రతిభాయుతమైన హాస్యం ఈ వర్ణనలో కనిపిస్తుంది. అలాగే కాలాచార్యుడు ॥ బొఱ్ఱయ్యశెట్టి ॥ వాణీ దాసుల పాత్రలు కూడా ఇలాగే వర్ణితం. పాత్ర నిర్మాణము మనస్తత్వాన్మీలనము మొదట తెలుగు భాషలో సాధించిన వారు పానుగంటి ఉదాత్త గంభీర స్వభావాలు గల పాత్రలను పోషించినా కూడా పరిహాసప్రియమై తర్క ప్రతిభతో త్రుళ్ళిపడే పాత్రలు ఎక్కువగా పోషించారు. సాక్షితప్ప తక్కిన నలుగురు సభ్యుల ఆకృతులలో వికారాలు, స్వభావాలలోని వికారాలు హాస్యానికి వచ్చిన అనేక సంఘటనలలోని పాత్రలలోని స్వభావవికారాలు కూడ ఈవిధంగానే హాస్యం పుట్టిస్తాయి

పంతులుగారికి నాటకరంగంపై మక్కువ గౌరవమెక్కువ. నాటకర రచన, ప్రదర్శనను గూర్చి నిశ్చితాభిప్రాయమున్నది. ఔచిత్య భంగంకాని, ప్రదర్శనకు అనుకూలమైన నాటకాలు షేక్స్పియర్ రచనలవలె ఉండాలని ఆయన అభిప్రాయం.

Cover Page

**INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH**
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.11
www.ijmer.in

సారంగధర నాటక ప్రదర్శనలో జంఘాల శాస్త్రి తాను చూసిన నాటకంలో కలిగిన తన అనుభూతిని వివరిస్తున్న సందర్భంలో ప్రదర్శకుల అసమర్థతను గాక నాటక కర్త అజ్ఞానాన్ని అధిక్షేపిస్తాడు.

"కన్న కొడుకు మరణింపగ తల్లి తలకొట్టుకొని యేడ్చియేడ్చి కొయ్యవారి పోవలసినది కాని మొలగట్టుకొని యుత్కంఠమున బాడిపాడి ముక్తాయించి తీరవలసినదా? చూడచ్చినయాలైన దిగులుపడి, డిల్లపడి, గడ్డిమాని, నీరుమాని దూడను ముట్టెతో స్పృశించి కంటనీరు పెట్టుకొని తహతహచే గింజుకొని 'యంబా' యని యఱయునే మనమంతకంటే నధమస్థితి నుండవలసి వచ్చెనే! ఎంత మహాప్రారబ్ధము పట్టినది'' అంటూ ఆదర్శంగా ఉండవలసిన నాటకాలలో అసందర్భాలైన రాగాలాపనలను, దరువులను పరిహసించారు.

**ఉపయుక్త గ్రంథసూచి**

1. లక్ష్మీనరసింహారావు, పానుగంటి. ***సాక్షి వ్యాసాలు,*** 2006. అభినందన పబ్లిషర్స్, విజయవాడ.